## 20. ఎంతపని జేసితివి రామా

**పల్లవి :**

ఎంతపని జేసితివి రామా నిన్నేమందు సార్వభౌమ రామ ॥
పంతమా నా మీద పరమ పావన నామ
సంతోష ముడిపితివి - సకల సద్గుణ ధామ ॥

**చరణములు :**

1. నిన్నె దైవంబనుచు నమ్మి
తిన్నగా దుఃఖముల జిమ్మి రామా
కన్న దినమని నెమ్మి నిన్ను సేవింపగా
నన్నిట్లు నట్టేట ముంచు టెఱుగక పోతి ॥ ఎంత ॥

2. అన్నన్న మాటాడవేరా - నీ
కన్నులను నను జూడవేరా
చిన్నెలన్నియు దరిగి యున్న ఈ చిన్నన్న
క్రన్న నను జూడుమాయన్న రామన్న ॥ ఎంత ॥

3. భద్రాద్రి వాసుడే మునుపు మమ్ము నిరు
పద్రవముగా నుండు మనుచు
భద్రనుత కరుణా సముద్రయో శ్రీరామ
భద్ర నిన్నే మదిని భద్రముగ నమ్మితిని ॥ ఎంత ॥

# 20. నాదనామక్రియ రాగం - ఏకతాళం (ఖండగతి)

15వ మేళకర్త మాయామాళవగౌళ జన్యం - సరిగమపదని - నిదపమగరిసనిస

**పల్లవి :**

స రి మ మ మ మా మ మ గ ప మ గా ; ; మా ॥ గ మ ప ద ప ప మ మ గ రి
ఎం . త ప ని జే సి తి వి రా . మా . . ని ॥ న్నే . మం . దు సా . . . ర్వ

గ రి సా ; , స రి ని ॥
భౌ . మ . . రా . మ ॥

మ గ మ పా పా పా దమ ప ద ని ప ద మ ద పా ప ॥ మా మా గ మద ప
పం . త మా నా మీ ద . ప ర మ పా . వ న నా మ ॥ సం తో ష ము . డి

ప ప దమ గ మ ప ప మ గమ గ రి స ని ॥
పి తి వి . స క ల స . ద్గు . ణ ధా . మ ॥

**చరణములు :**

1. స రి మ మా మా మ మ గ ప మ గా , (i) గమ గ రి స ని ॥ మ గ మ పద ప
ని . న్నే ధై వం బ ను చు న . మ్మి . రా . . మ . . ॥ తి . న్న గ . .

ప మ మ గ రి గ రి సా , సా రి గా ॥ (ii) ; మా మ ॥
దు: . ఖ ము ల జి . మ్మి . రా మా . ॥ . రా మ ॥

మ గ మ ప ప ప ప పా దమ ప ద ని ప ద మ ద ప పా ॥ మా మా గ
క . న్న ది న మ ని నె మ్మి . ని . న్ను సే . విం . ప గా ॥ న న్ని ట్లు

మద పా ద మ గ మ ప ప మ గమ గ రి స ని ॥
న . ట్టే ట . ముం చు టె రు గ . క పో . తి ॥ ఎంతపని . . .

2. గ మ పా మ గమ గ రి స రి గ రి సా ; ; స ని ॥ స రి గ గ రి మ మ మ గ మ
అ . న్న న్న మా . టా . డ వే . రా . . . నీ . ॥ క . న్నులను న ను జూ . డ

పద ప పమ గా ; ; , ॥
వే . . రా . . . . . ॥

మ ద ప మ గ మ ప ప ప ప ప ద ని ప ద మ ద పా ప ॥ మా మ మ గ దా ప
చి . న్నె ల . న్నియుద రి గియు . న్న ఈ . చి . న్న న్న ॥ క్రొ న్న న నుజూడు

ప దమ మ గ మ పద ప మ గ రి స ని ॥
మా . . యు . న్న రా . . మ . న్న . . ॥ ఎంతపని . . .

3. స రి పా మ గమ గ రి స రి గ రి సా ; , సా ని ॥ స రి గా రి మ మ మా ,
భ . ద్రా ద్రి వా . . సు డే . ముసుపు . . మమ్ము ॥ ని రు ప ద్ర వ ము గా .

మ గ మ ప దప పమ మ గా , ॥
నుం . డు మను . చు . . . . ॥

మ ద ప మ గ మ ప పా ప ప ద ని ప ద మ ద పా ప ॥ మా మ మద ప
భ . ద్ర ను త క రు ణా స ము . ద్రయో . శ్రీ . రా మ ॥ భ ద్ర ని . .

దా ప ప దమ మ గ మ ప మ గమ గ రి స ని ॥
న్నే మది ని . భ . ద్ర ముగ న . . మ్మితి ని ॥ ఎంతపని . . .